www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305


# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 12 | సోమవారం | 16, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




## ఈ నెలాఖరులోగా

# స్థానిక నగారా

- తొలుత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ఆ తరువాత పంచాయతీ,
- మున్సిపల్ పోరు కేబినెట్‌లో చర్చించాకే ఎన్నికల తేదీపై స్పష్టత స్థానిక
- ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే సీట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి వెల్లడి

**ఖమ్మం,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు ఈనెలాఖరులోగా షెడ్యూల్ జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనప్రాయంగా వెల్లడించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహించే పా లేరు నియోజకవర్గం, కూసుమంచి మండల కేం ద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పా ర్టీ ముఖ్యనేతలతో ఆయన భేటీ అయ్యారు. మండలాల వారీగా సమావేశాలను నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడు తూ.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ జారీ అవుతుందని, సోమవా రం కేబినెట్ సమావేశంలో చర్చించిన తరువాత ఎ న్నికల తేదీపై స్పష్టత ఇస్తామని అన్నారు. తొలు త ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు నిర్వహించిన అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలకు వెళ్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తుస్తున్నందు వల్ల నాయకులంతా కలిసికట్టుగా పార్టీ విజయం కోసం కష్టపడాలన్నారు. ఆయా గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉం డాలని, నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.

గ్రామాల్లో పార్టీ నేతలు, శ్రేణుల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిజేర్చామని, వాటిని ఇంటింటికీ తీసుకెళ్ళాలని సూచించారు. ఆయా గామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా స్థానిక నేతలు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ఆయన వేర్వేరుగా సమావేశమయ్యారు.



## నేడు సచివాలయంలో

# మంత్రివర్గం భేటీ

- స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం
- రైతు భరోసా నిధుల విడుదలపై చర్చించే అవకాశం
- ఎన్నికలకు ముందు రైతుల ఖాతాల్లో నిధులు జమ
- రైతులకు పెట్టుబడి సాయం కింద సుమారు రూ.7,800 కోట్లు అవసరం

**హైదరాబాద్, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరగనుంది. తెలం గాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే సోమవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే కేబినెట్ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రైతులకు రైతు భరోసా నిధుల విడుదలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెబుతున్నారు. వీటితో పాటు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మరో గ్యారెంటీ అమలుకు కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని విశ్వసనీయ సమాచారం. కాగా ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఆదివారం ప్రకటించారు.

సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని, కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

### రైతు భరోసా చెల్లింపులకు సిద్ధం:

రైతు భరోసా చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందుకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ సిద్ధం చేస్తోంది. త్వరలోనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు కసరత్తు చేపట్టింది. ఇటీవల జరిగిన వ్యవసాయ శాఖ సమీక్ష, మంత్రిమండలి సమావేశాల్లో రైతు భరోసా సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఆర్థిక శాఖ అంచనాలను రూపొందించి సీఎంకు నివేదించగా, నిధుల విడుదలకు ఆయన ఆమోదించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసేందుకు లబ్ధిదారుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. మంత్రులతో సీఎం సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

సీఎం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి రైతు నేస్తం కార్యక్రమం కింద వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు.

ప్రతి మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతు నేస్తం కింద రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించి సందేహాలను నివృత్తి చేయనున్నారు. సీఎం పాల్గొనే ముఖాముఖి కార్యక్రమం 16న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 1500 రైతు వేదికల్లో ఇది ప్రత్యక్ష ప్రసారం కానుంది.

దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష, కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ మొత్తం ఖరీఫ్, రబీ సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుంది. అయితే తాజాగా వర్షాకాల పంటలు ప్రారంభం కావడంతో మరోసారి రైతు భరోసా నిధులు ప్రజల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం దీనిపైనే ఫోకస్ పెట్టింది. త్వరలోనే ప్రజల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసేందుకు కసరత్తు చేస్తోంది.

### ఆర్బీఐ నుంచి రూ.7 వేల కోట్ల రుణం

తెలంగాణంలో రైతు భరోసా నిధులు చెల్లింపులకు సమయం ఆసన్నం కావడంతో నిధులు సమకూర్చడంపై తెలంగాణ ఆర్థిక శాఖ సమీకరణపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐ నుంచి రూ.3 వేల కోట్ల రుణం తీసుకుంది. శుక్రవారం మరో రూ.4 వేల కోట్ల రుణం కోసం అభ్యర్థన పెట్టింది. మొత్తం రూ.7 వేల కోట్ల నిధులు వానాకాలం రైతు భరోసా కోసం వినియోగించే యోచనలో ఉంది. ఈ మొత్తం జూన్ 17 నాటికి రాష్ట్ర ఖజానాకు చేరే అవకాశం ఉంది.



## నియోజవర్గ సమస్యలపై మంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసిన సామేల్

**హైదరాబాద్/మోత్కూరు, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు, ఎస్సీ సబ్ ప్లాన్‌కి సంబంధించిన నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం నాడు రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క"ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ చెప్పారు. ఆదివారం నాడు ఆయన మోత్కూరు విలేఖరు లలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానంగా మోత్కూరు, అడ్డగూడూరు, శాలిగౌరారం మండలాలలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని వాటికి వెంటనే నిధులు కేటాయించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారని సామేల్ తెలిపారు.



## డిప్యూటీ సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే

**నల్లగొండ,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# జనగణనపై నేడు నోటిఫికేషన్ : ఏర్పాట్లపై అమిత్ షా సమీక్ష



**న్యూఢిల్లీ:** దేశంలో జరిగే జనాభా లెక్కల ప్రక్రియ సంబంధిత నోటిఫికేషన్ సోమవారం (నేడు) వెలువడనుంది. ఈ విషయాన్ని అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా జనగణన ప్రక్రియ ఏర్పాట్లను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. అత్యంత విస్తృత స్థాయిలో జరగాల్సి ఉన్న 16వ సెన్సస్ ప్రక్రియకు ఈసారి కులాల వారి జనగణన కూడా తోడు కానుంది. ఈ కార్యక్రమం 2027లో ఆరంభం అవుతుంది. రెండు దశల్లో పూర్తి కావాలని నిర్ణయించారు. జనగణన కార్యక్రమ ఏర్పాట్లను అమిత్ షా కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఇతర సీనియర్ అధికారుల సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.

అమిత్ షాకు సంబంధిత ప్రక్రియ ఏర్పాట్ల గురించి హెూం శాఖ కార్యదర్శితో పాటు జనాభా లెక్కల సంబంధిత కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణన్ , ఇతర సీనియర్ అధికారులు వివరించారు. అవసరం అయిన సిబ్బంది, జనగణనలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఈ భేటీలో సమీక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనాభా లెక్కల ప్రకియకు దేశవ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది వరకూ జనాభా లెక్కల సేకర్తలు , పూపర్‌వైజర్లు, వీరికి తోడుగా దాదాపు 1.3 లక్షల మంది వరకూ సెన్సస్ నిర్వాహకులు అందుబాటులో ఉంటారు. జనాభా లెక్కల ప్రక్రియ ఆరంభం తరువాత భారత్‌లో జరిగే 16వ సెన్సస్ ఇదే. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి క్రమంలో ఇది 8వ జనాభా లెక్కల సేకరణ అయింది.



## ఘనంగా తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తిప్పర్తి మాజీ జడ్పిటిసి ,ప్రజలే నా దేవుళ్ళు ప్రజా సేవయే నా అంతిమ లక్ష్యం అంటూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజలకు పెన్నిధి డాక్టర్ తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ గ్రామాల నుంచి ఎంతో ఘనంగా పాల్గొని సెంటర్లో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, జిల్లా కార్యదర్శి దీకొండ నవీన్ కుమార్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు విజయకుమార్ చారి ,పట్టణ అధ్యక్షులు చెన్నోజు రాజు, ఉప్పల శ్రీనివాస్ ,బీసీ విద్యార్థి సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్ ,కనగల్ మండల టిఆర్ఎస్ నాయకులు చింతల విజయకుమార్, వల్లపు అఖిల్, రొమ్ముల మహేష్ ,బిసి రాజ్యాధికార సమితి జిల్లా సభ్యులు ఉప్పల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ ఫాదర్స్ డే వేడుకలు

**దేవరకొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** వీర వృద్ధాశ్రమం నందు ఆదివారం అధ్యక్షుడు ఎన్ వి టీ కొంగరి మధు, డి ఎస్వ టి ఫోటోగ్రాఫర్ నరేష్, సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి, ఫ్రూట్స్, బిస్కెట్స్ అందజేసినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ, పిల్లల పట్ల తండ్రికి ఉండే ప్రేమ అమితమైనదని, దానికి విలువ కట్టలేమని అన్నారు. ప్రతి తండ్రి పిల్లలకు ఎప్పుడూ బెస్ట్ ఇవ్వాలని తాపత్రయ పడుతూ ఉంటాడని ఆయన అన్నారు. సమాజం ఏ దశలో ఉన్నా తండ్రికి, పిల్లలకు ఉండే ఆ మధురిమ మారదు అన్నారు.

ఆయన మాట్లాడుతున్న సమయంలో ఓ వృద్ధుడు ఆయన్ను గుర్తించి బిడ్డా ఎన్ ఎన్వీటీ బాగున్నావా నేను నీకు గుర్తున్నానా అనగానే పేరు తో సహా చెప్పడం తో ఆ వృద్ధుడు కంటి నిండా నీళ్ళు చెమర్చడం తో ఎన్ వి టి ఆయన్ను హత్తుకుని ఓదార్చారు. వారిద్దరూ బావోద్వాగానికి గురయ్యారు. ఆ సందర్భం లో మిగతా వృద్ధులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో వీర, వృద్ధాశ్రమ నిర్వాహకులు రుత్విక్, షీలా,మణి, కీర్తి, వీరబాబు, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, వితిన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సొంత డబ్బులతో సీసీ రోడ్డు నిర్మాణం చేసిన కాంగ్రెస్ నాయకుడు

**యాదాద్రి భువనగిరి, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
కేవలం వారం రోజుల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు.
భువనగిరి: మండలం వీరవెల్లి గ్రామ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కార్యకర్తల ఆహ్వానం మేరకు పూజలు జరిపిన శివరాజ్ గౌడ్ అక్కడ అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును తన సొంత నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పనులను పూర్తి చేశారు. ఎక్కడ ఏమైనా ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వీరవెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారీ, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ , బండసోమారం తాజా మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ గారు, వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య మరియు వీరవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు మరియుకాంగ్రెస్పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీలు

**యాదాద్రి భువనగిరి, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ రేకల శ్రీనివాస్ సొంత నిధులతో డిజిటల్ క్లాస్ రూమ్స్ కు సంబంధించిన స్మార్ట్ టీవీ లను ఏర్పాటు చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి వేల రూపాయలు ఖర్చు పెట్టకుండా నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అభివృద్ధి చెందిన ప్రతి ఒక్కరు రాకల శ్రీనివాస్ను ఆదర్శంగా తీసుకొని పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అతిథులు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, డిఇఓ సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, ఎంపీ ఓ దినకర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, ఓరుగంటి రమ్య, మాజీ సర్పంచ్ సంతోష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భా.జ.పా. వికసిత భరత్ సంకల్ప సభలో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, 15 జూన్ (వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం బండిమేట్ లోని కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 11సంవత్సరాలు సుపరిపాలన పూర్తయినా సందర్భంగా క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ వికసిత భరత్ సంకల్ప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వక్త రవి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రానున్న జిహెచ్ఎంసి మరియు 2029 ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి




రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళని ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా,ప్రశాంత్ జైన్, సీనియర్ నాయకులు దయారామ్, సురేష్, సత్యనారాయణ, చిన్న వీరయ్య, కమిటీ సభ్యులు గణేష్, నరేందర్, విశాల్, రాహుల్, ఖాళీ, చరణ్, సంతోష్, అరుణ్, సాయి, రామకృష్ణ, మహిళ అధ్యక్షురాలు సంగీత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.





### కొండా లక్ష్మణ్ బాపూజీనీ ఆదర్శంగా తీసుకొని

# పద్మశాలీలు రాబోయే ఎన్నికల్లో రాణించాలి

**- నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి**

**చౌటుప్పల్, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా పద్మశాలీలు ఎదగాలని నిజం కాలేజి ప్రొఫెసర్ తడక యాదగిరి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలి కుల బాంధవులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పద్మశాలి కుల సంఘం పూర్వికులు 70 సంవత్సరాల క్రితం సుమారు మూడు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు.

అట్టి భూములు పద్మశాలి కులదైవమైన భద్రావతి మద్దెలమ్మ దేవాలయం నిర్మించుకోవడం జరిగింది. పెద్ద పండుగ కూడా చేయడం జరిగింది. ఇటీవల కాలంలో స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ఆధ్వర్యంలో ఆ బద్రావతి దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులు 2,00,000 రూపాయల నిర్మాణంతో వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం జరిగింది పద్మశాలి కుల బంధువుల అవసరాల నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్ వాష్రూమ్స్ భూమి చుట్టూ ఫెన్సింగ్ జాలి గేటు పద్మశాలి కుటుంబాల దాతల సహాయంతో సుమారు పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుల ఐక్యతని వివరిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా ప్రముఖ పాత్ర వహించాలని కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేసి సందేశం ఇచ్చి పద్మశాలి కులస్తులను ఉత్సాహపరచడం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ యొక్క నిర్మాణాలకు సహకరించిన దాతలు అందరిని కూడా ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా శాలువా మెమెంటుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం గుర్రం వెంకటేశం జిల్లా కుల సంఘం ఉపాధ్యక్షులు కూడా రాములు మరియు కులస్తుల నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది ప్రధానంగా మా నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం పూర్వికులు 70 సంవత్సరాల క్రితం సుమారు మూడు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది.


అట్టి భూములు పద్మశాలి కులదైవమైన భద్రావతి మద్దెలమ్మ దేవాలయం నిర్మించుకోవడం జరిగింది పెద్ద పండుగ కూడా చేయడం జరిగింది ఇటీవల కాలంలో స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ఆధ్వర్యంలో ఆ ఆ బద్రావతి దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులు 2,00,000 రూపాయల నిర్మాణంతో వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం జరిగింది పద్మశాలి కుల బంధువుల అవసరాల నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్ వాష్రూమ్స్ భూమి చుట్టూ ఫెన్సింగ్ జాలి గేటు పద్మశాలి కుటుంబాల దాతల సహాయంతో సుమారు పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకొని ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుల ఐక్యతని వివరిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా ప్రముఖ పాత్ర వహించాలని కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేసి సందేశం ఇచ్చి పద్మశాలి కులస్తులను ఉత్సాహపరచడం చేశారు.

ఈ కార్యక్రమంలో ఈ యొక్క నిర్మాణాలకు సహకరించిన దాతలు అందరిని కూడా ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా శాలువా మెమెంటుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్ల మరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం గుర్రం వెంకటేశం జిల్లా కుల సంఘం ఉపాధ్యక్షులు కోడం రాములు మరియు కులస్తులు గంజి లింగేష్ గుర్రం శ్రీరాములు గుర్రం కృష్ణయ్య గుర్రం నరసింహ గుర్రం శ్రీనివాసులు తడక చంద్రశేఖర్ గుర్రం గోవర్ధన్ తదితరులు సుమారు 200 మంది నేలపట్ల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు తడక కోటేశ్వర్ చందూరు సత్యం పిల్ల మరి కిరణ్ మదన్ గంజి లింగేష్ గుర్రం శ్రీరాములు గుర్రం కృష్ణయ్య గుర్రం నరసింహ గుర్రం శ్రీనివాసులు తడక చంద్రశేఖర్ గుర్రం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం రేవంత్ రెడ్డిచే రైతు నేస్తం కార్యక్రమం

**- చౌటుప్పల్ ఏవో ముత్యాల నాగరాజు**

**చౌటుప్పల్, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశం వినిపించడం జరుగుతుందని చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3వ ఫేస్ రైతు నేస్తంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి సీఎం ప్రారంభించడం జరుగుతుందన్నారు. మన మండలంలోని చౌటుప్పల్ రైతు వేదిక, పంతంగి రైతు వేదిక, కుంట్ల గూడెం రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని రైతులు వీక్షించే సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఇట్టి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు



నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి నూతన వ్యవసాయ సాంకేతికత పరిజ్ఞానం గురించి, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు అనుసరిస్తున్న నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడం, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను సులువుగా ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. చౌటుప్పల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతు సోదరులు, పాత్రికేయ మిత్రులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఏవో నాగరాజు కోరారు. అలాగే రైతు భరోసా- వానాకాలం కు గాను చౌటుప్పల్ మండలంలో కొత్తగా పట్టా పాస్ బుక్ లు వచ్చిన 338 రైతులు రైతు భరోసా కోసం ఈనెల 18వ తేదీలోగా వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ దరఖాస్తుకు గాను పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు ఇవ్వాలని ఏవో నాగరాజు కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**యాదాద్రి భువనగిరి, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ఆదేశానుసారం డౌన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి వాసవి క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో 55 వేల రూపాయల విలువచేసే సేవా కార్యక్రమాలను చేపట్టారు. సాధన మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమం గోశాల లో రెండు గరుకు స్తంభాలు, గోవులకు మూడు బస్తాల దాన, కూరగాయలు పండ్లు పంపిణీ చేశారు. మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి రిజర్వు పోలీస్ స్టేషన్లో 5 బెంచీలు ఏర్పాటు చేశారు. చెప్పులు కుట్టే కార్మికుడికి గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా కోఆర్డినేటర్ మిర్యాల వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, ఆకుల రమేష్, భువనగిరి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి



హనుమంతరావు, మంచాల రిషికేశ్ పసుపునూరి మనోహర్, నూనె వెంకటేశ్వర్లు, మంచి కంటి రవికుమార్, చీకటి మల్ల




రాములు, పాలకుర్తి వేణుమాధవ్, నవీన్ కుమార్, చీకటి మల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించాలి

**కళాశాలల, పాఠశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలి**

**బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
విద్యా సంవత్సరం ప్రారంభమైన నేటికీ విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించక పోవడం చాలా బాధాకరమని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి విద్యార్థులకు బస్ సర్వీసులు పునరుద్ధరించాలి అని ఆర్టీసీ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. కళాశాలల, పాఠశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడపాలి అని ఆయన కోరారు.



విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు చూడాలని ఆయన కోరారు.బస్సు పాస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనిఆయన డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అయన హెచ్చరించారు.



## నూతన పట్టు వస్త్రఅలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు

**దేవరకొండ జూన్ 15(వార్త వేదిక సూర్య):** ఆదివారం దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన - రాగం జంగయ్య –రాధ జ్యోతి దంపతుల కుమార్తె అనుశ్రీ కుమారుడు అక్షిత్ ల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవం ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ (గోనబోయినపల్లి గేటు) ఎర్రారం లో జరిగిన నూతన పట్టు వస్త్ర అలంకరణ లో బహుజన మేధావి అంబేద్క రిస్ట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడం సైదులు, ఎర్ర వెంకటయ్య, చేపూరి మురళి, పెంటమల్ల విజయ్ కుమార్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సేవాభూషణ్ అవార్డు అందుకొన్న డాక్టర్ రుద్రాల స్వామి

**ఎల్ బి నగర్,15 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సోషల్ ఆర్గనైజర్ ఎల్బీనగర్ కు చెందిన డాక్టర్ రుద్రాల స్వామి సేవాభూషణ్ అవార్డు అందుకున్నారు. తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి జానపద కూచిపూడి నృత్య సంబరాలు ప్రతిభ అవార్డులు కార్యక్రమం జాతీయ కవి సమ్మేళనం సందర్భంగా సినీ సంగీత విభావరి ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో స్వామికి సినీనటి శ్వేత బసరాజ్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. అంతర్జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ధనాసి ఉషారాణి, సిఈఓ యువి రత్నం, సింగర్స్ చందోలు ప్రసన్న, లక్ష్మి రత్నం, మాలతి నాయుడు,డాక్టర్ విజయలక్ష్మి హరికుమార్, ఇంద్రకుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, 15 జూన్ (వార్త వేదిక సూర్య):** నాగోల్ ప్రధాన రహదారి(నెక్స షోరూం పక్కన)నూతనంగా నెలకొల్పిన బ్యాటరీ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఈ షోరూం నిర్వాహకులు ఆనంతుల రాజిరెడ్డి, భారత్ రెడ్డిలను అభినందించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలు బ్యాటరీ వాహనాలు ఎక్కువగా వాడడం జరుగుతుంది అని అన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణం చేయొచ్చు అని



తెలిపారు.అలాగే డబ్బులు కూడా ఆదా కావడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, సీనియర్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, సాగర్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులు, పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, మాజీ ధర్మకర్తలు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యమ చరిత్ర పాఠాంశం తొలగింపు బాధాకరం

### బీఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్వి వడ్ల కాళిదాస్ చారి

**మొయినాబాద్ మున్సిపాలిటీ,15 జూన్ (వార్త వేదిక సూర్య):**
ఉస్మానియా యూనివర్సిటీ పదో తరగతి పుస్తకాల్లో పాఠ్యాంశంగా ఉన్న తెలంగాణ ఉద్యమ చరిత్రను తీసివేయడం బాధాకరం టిఆర్ఎస్ నాయకుడు బిఆర్ఎస్వి వడ్ల కాళిదాస్ చారి అన్నారు కొన్ని దశాబ్దాలు కాలం ,తెలంగాణ ప్రజలుకు ఉద్యోగాలు సాగునీరు అనేక రంగాల్లో జరిగిన, అవమానాలకు అనుచివేతకు, గురై ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం చరిత్రను తెలియ జేయడం మన బాధ్యత అని అభిప్రాయ పడ్డారూ ఎంతో మంది విద్యార్థులు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాతలు బాగుపడ తాయని,



ప్రాణాలు త్యాగాలు చేశారని అన్నారు అలాంటి ఒక గొప్ప చరిత్రను పూడ్చి వేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచు కుంటుందని మండిపడ్డారు రాష్ట్ర చరిత్రలో ఏనాడు ఎక్కడా ఉద్యమాల్లో తాను లేనిది రేవంత్ రెడ్డి కుట్రపూ రితంగా వ్యవహరిస్తున్నాడని ఎవరు ఎన్ని రకాలుగా వక్రీకరించినా, కాంగ్రెస్ పార్టీ ఎప్పటి తెలంగాణ ద్రోహిగానే మిగులుతుందని స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదని అన్నారు పాఠంశం తోలగింపు నిర్ణయాన్ని తక్షణమే ఉపస రించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షాన పెదెత్తున ఉద్యమించి పాఠంశాన్ని తిరిగి చేర్చేలా పోరాడుతామని అన్నారు

# లక్ష్మీగూడ ఘటనపై బీజేపీ ఆధ్వర్యంలో డీసీపీ కార్యాలయం వద్ద ధర్నా





**మైలర్‌దేవ్‌పల్లి, 15 జూన్ (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, లక్ష్మీగూడ ప్రాంతంలో బక్రీద్ పండుగ మరుసటి రోజైన ఆదివారం రాత్రి కళేబరాలు తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న ఘటనపై నిరసనగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ), గోరక్షా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, ఇతర హిందూ సంఘాల ఆధ్వర్యంలో డీసీపీ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్దోషులైన హిందూ యువకులపై అకారణంగా కేసులు నమోదు చేశారని, వెంటనే వాటిని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి అరెస్టులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ డీసీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఐదుగురిని 'అబ్ స్టాండింగ్'గా ఉంచి, 'అదర్స్' అని పేర్కొన్నారు. దీంతో బాధితుల కుటుంబాలు భయభ్రాంతులకు లోనవుతున్నాయి. డీసీపీ ని శాంతియుతంగా కలిసి విచారణ ఆపాలని కోరగా, వారు పాజిటివ్‌గా స్పందించినా, పోలీసులు మాత్రం రాత్రికి రాత్రి అరెస్టులు చేస్తున్నారు. అని అన్నారు.

**బీజేపీ డిమాండ్లు:**

యువకులపై నమోదైన సెక్షన్లను మార్చాలి. ఇప్పటివరకు రిమాండ్ చేసిన వారిని ఆపాలి. అత్తాపూర్‌లో దాడికి పాల్పడిన అవతలి వర్గం వారిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, తెలంగాణ ప్రాంత గోరక్షా ప్రముఖ్ రమేష్, విశాల్ ప్రసాద్, విశాల్ శంకర్, ముఖేష్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, వైసీధర్, కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, జనార్దన్, ప్రముఖ న్యాయవాది కరుణ సాగర్, దీపక్ యాదవ్, రాహుల్, పవన్, శ్రీను, శ్రీరామ్, నియోజకవర్గం పరిధిలోని డివిజన్ ప్రెసిడెంట్లు, వివిధ క్షేత్రాల నాయకులు, కార్యకర్తలు,హిందూ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణాలు కలిచివేసినా చలనం లేని వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తిన బీఆర్ఎస్

### ప్రజల కష్టాలు పరిశీలించిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్

**మైలర్‌దేవ్‌పల్లి, 15 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశానుసారం,ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ (మాజీ కౌన్సిలర్) ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి "శుభోదయం" కార్యక్రమంలో భాగంగా శ్రీరాం నగర్, వెంకటేశ్వారా కాలనీ, నేతాజీ నగర్ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాలనీలన్నీ మురుగు నీటితో నదిలా మారి ప్రజలకు రవాణా తీవ్ర ఇబ్బందిగా మారిందని తెలిపారు. మ్యాన్‌హోల్స్ నుంచే కాకుండా, ప్రజల నివాసాల మధ్యలోనూ మురుగు నీరు ప్రవహించడం, చెత్త పేరుకుని అంటు వ్యాధులకు దారితీస్తున్న పరిస్థితులు ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మూడు నెలల క్రితం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక వ్యక్తి మృతి చెందాడు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ స్థంభాలు రోడ్డుమీదే ఉండటం వల్ల ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. కొంతచోట్ల విరిగిపడే పరిస్థితిలో ఉన్న స్థంభాలు ప్రజల ప్రాణాలకు ప్రమాదం సృష్టిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై వెంటనే స్పందిస్తూ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ పార్టీ శ్రేణులతో కలిసి సంబంధిత అధికారులను కలసి



వినతి పత్రం సమర్పించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రాము యాదవ్, డివిజన్ యువజన అధ్యక్షులు రాఘ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేష్ యాదవ్, సోమ ఎడ్ల కాడి సూర్యం, మైసి రెడ్డి, గంజి. రాజు,కొంపల్లి జగదీష్, వెంకటరమణ, మంచర్ల చిరంజీవి, భూదేవి, అరుణ రెడ్డి,ఏర్వ. సరిత, ఎగె శ్రీకాంత్, అనిల్, ఏర్వ మహేష్, అశోక్ కుమార్, సందీప్ గుప్తా, సునీల్, రాజు, క్రాంతి, వెను సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేయాలి

### మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి పి.అనురాధ

**మోయినాబాద్ మున్సిపాలిటీ, 15 జూన్ (వార్త వేదిక సూర్య):**
మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన రైతులు రైతు భరోసా పథకానికి ఈ నెల జూన్ 18వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ప్రతి ఏడాది రూ. 12,000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుంది. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టా పాస్‌బుక్కులు పొందిన రైతులు ధరఖాస్తు చేసుకోవాలి ఇప్పటికే గతంలో రైతు భరోసా నిధులు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని వానాకాలం సాగు



ప్రారంభం కావడంతో రైతులకు ప్రోత్సాహం కల్పించేందుకు ఈ పథకం అమలు చేయబడుతోంది. రైతులు తమ ల్యాండ్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ధరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని రైతులు తమ గ్రామానికి సమీపంలోని రైతు వేదికలలో ధరఖాస్తు చేసుకోవాలని అవసరమైన సమాచారం కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని మోయినాబాద్ క్లస్టర్: ఎన్. సునీల్ కుమార్, ఫోన్: 6305910249,కేతిరెడ్డిపల్లి క్లస్టర్: ఎ.కుమార్, ఫోన్: 6305910250,పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ తెలిపారు.

# పేదల కోసం బాబుల్‌రెడ్డి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

### "ఉచితంగా ఆరోగ్య పరీక్షలు
### ప్రజల నుండి విశేష స్పందన!
### "సేవే లక్ష్యంగా టీఆర్జీ హాస్పిటల్!"
### ఉచిత కన్సల్టెన్సీ, మందులపై టీఆర్జీ హాస్పిటల్ డిస్కౌంట్లు

**మైలర్‌దేవ్‌పల్లి, 15 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్ బొడ్రాయి వద్ద, టీఆర్జీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వందలాది మంది కాలనీవాసులు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో ఉచితంగా షుగర్ టెస్టులు, కంటి పరీక్షలు, బీపీ పరీక్షలు, మరియు జనరల్ వైద్య



కన్సల్టేషన్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్జీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గాదె సారీష్, డైరెక్టర్లు కోడిచర్ల భీమ్ రెడ్డి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ తాజుద్దీన్ మాట్లాడుతూ... ఆరోగ్యాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలన్నదే మా లక్ష్యం. ప్రజల నుండి వచ్చిన ఆదరణ మాకు ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు. ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ టీఆర్జీ హాస్పిటల్ తరఫున ఒక వారం పాటు ఉచిత కన్సల్టెన్సీ, మందులపై 40% డిస్కౌంట్, మరియు ఇతర వైద్య పరీక్షలపై 60% డిస్కౌంట్ లభించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో హాస్పిటల్ సిబ్బంది, నర్సులు, వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమం సమాజంలో ఆరోగ్య అభివృద్ధికి దోహదపడే విధంగా రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు.

## సమాజ హితం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా

# బీజేపీ మొక్కలు నాటే కార్యక్రమం

### మోదీ ప్రభుత్వ పథకాల స్ఫూర్తితో "వికసిత్ భారత్ అమృత కాలం"లో భాగంగా పర్యావరణ పరిరక్షణ.

**మైలర్‌దేవ్‌పల్లి, 15 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ ప్రాథమిక పాఠశాలలో, బీజేపీ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'వికసిత్ భారత్ అమృత కాలం – సేవ సుపరిపాలన' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పేదల సంక్షేమ పథకాలు, అభివృద్ధి మార్గంలో తీసుకున్న చొరవలు గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడుగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా బీజేపీ ప్రయత్నిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, అడికె రాజు, రావుల భాస్కర్, చేడం వెంకటరమణ గుప్తా, బొమ్మరాజు నరసింహ, మురళీధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ యాదవ్, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్, గూడూరి అంజి, అడికే శివ శంకర్, గొరిగే శ్రవణ్ కుమార్, గొరిగే ప్రభాకర్, గొడుగు కొండలు, అంకిత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్

**రామన్నపేట, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** యాదగిరిగుట్ట మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులను గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరీఐ శంకుస్థాపన చేసిన మెడికల్ కాలేజీని అదే స్థలంలో నిర్మించకుండా వేరే ప్రదేశమునకు మార్చడాన్ని కి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి, రామన్నపేట పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. దీనికి నిరసనగా రామన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు స్టేషన్ వద్దకు వెళ్లి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు వంగాల యాదయ్య ,బొడ్డుపల్లి రాజు, నరసింహ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలని
# 18న జరిగే సిపిఎం మహాధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య**



**రామన్నపేట, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌గా మార్చి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే మహా ధర్నాకు మండల వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ పాత నియోజకవర్గ , తాలూకా కేంద్రమైన ప్రస్తుత రామన్నపేట మండల కేంద్రంలో గత 50 సంవత్సరాలుగా 8 మండలాలకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వాసుపత్రి శిధిలావస్థకు చేరి ప్రమాదకర అంచుల్లో కొట్టుమిట్టులాడుతుందని ప్రభుత్వాలు గత పది సంవత్సరాల క్రితమే వంద పడకల హాస్పిటల్ గా మారుస్తామని హామీ తప్ప అమలుకు నోచుకోక కనీస వైద్య సదుపాయాలు లేక అరకొర వసతులతో కాలమెల్ల తీస్తున్నది. రోజుకు కనీసం 300 నుంచి 400 మంది ఓపి ఉంటుంది అయినా చిన్న అనారోగ్యానికి గురైన వైద్యం అందించ కుండా నల్లగొండ, హైదరాబాదుకు ప్రయివేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయడంతొ వైద్యం పేదలకు వందన ద్రాక్షలా మారిందని అన్నారు.వెంటనే ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు విడుదల చేసి ఖాళీగా ఉన్న డాక్టర్, సిబ్బంది, టెక్నీషియాన్ పోస్టులను భర్తీ చేసి సమస్యలు పరిష్కరించాలని 18న జరిగే సిపిఎం మహా ధర్నాకు మండల వ్యాప్తంగా ప్రజల అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నాగేష్, మండల నాయకులు గొరిగే సోములు,నాగటి ఉపేందర్,ఆవనగంటి నగేష్, ఎండి రషీద్, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్, పులిబిక్షం,గోగు లింగస్వామి,శానగొండ వెంకటేశ్వర్లు, మెట్టు శ్రవణ్ కుమార్,రామచంద్రం, కొమ్ము అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి : సిపిఎం



**వలిగొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్ల లబ్ధిదారులను గుర్తించే విషయంలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ వాస్తవ లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఎంపీడీవో కార్యాలయ ముట్టడిని నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరుకానీ పేదలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇండ్లు రాక అనేకమంది పేదలు ఎదురు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల పథకంగా మారిందని, దీనివల్ల నిజమైన లబ్ధిదారులు ఇండ్లు మంజూరు కాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పునరాలోచన చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ తమ పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరించారని, ఇది సమంజసం కాదని రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఈనెల 24 న నిర్వహిస్తున్న ఎంపీడీవో కార్యాలయం ముట్టడికి ఇండ్లు లేని పేదలు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని వారు రాజకీయాలకతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలి

**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రారల్ల నాగరాజు డిమాండ్**



**హైదరాబాద్, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** గ్రేటర్ హైదరాబాద్ జిల్లా మెహిదీపట్నం దగ్గరలోని లంగర్ హౌస్ లో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం 8 జిల్లా అధ్యక్షులు, 7 మంది యూత్ కమిటీ మెంబెర్స్ 8 మంది ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రారల్ల నాగరాజు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అనేక అంటూ వ్యాధులు ప్రబులుతూ ఉంటాయని వాతావరణంలో మార్పుల వల్ల చిన్న చిన్న అనారోగ్యాలు వస్తూ ఉంటాయని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన లేని అమాయక ప్రజలు వారి అనారోగ్యానికి మంత్ర తంత్రాలు కారణం అనుకుంటారు. అనారోగ్యం వస్తే హాస్పిటల్ కి వెళ్లకుండా భూత వైద్యులను మాంత్రికలను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకుంటారు. శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా హార్థికంగా ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ముందు జాగ్రత్తగా పోలీస్ శాఖ వారు మరియు వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రజలకు వాతావరణ మార్పు వలన జరిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఆయా ప్రాంతాలలో మంత్రాలు తంత్రాలు తాయత్తుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఇతర జిల్లా అధ్యక్షులు "చెక్క నాగేష్ (హైదారాబాద్ జిల్లా), భూమిగారి చంద్రశేఖర్ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా), పోలమూరు రాజు (నాగర్ కర్నూల్ జిల్లా), నాగరాజు (జోగులాంబ గద్వాల్ జిల్లా), పరాశరములు (వనపర్తి జిల్లా) అశోక్ చక్రవర్తి (నారాయణపేట జిల్లా)" పాల్గొన్నారు మరియు వీరితో పాటు వరుణాసుర, రాకేష్, వినయ్, మహేష్ లక్ష్మీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-ఈర్లపల్లి ముత్యాలు**





**వలిగొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో జరిగిన ప్రజానాట్యమండలి మండల రెండో మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులను ఆదుకుంటామని, వారికి నెలకు 5 వేల రూపాయల పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని, వెంటనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కోలాట మరియు డప్పు, జానపద కళాకారులఅందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వృద్ధ కళాకారులకు ఫ్రీబస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండల కేంద్రంలో కళాకారుల భవనాలను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో కళాకారుల ఆటపాట చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఈ రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, మండల అధ్యక్ష కార్యదర్శులు, రుద్రపల్లి రామలింగం, కొమ్ము స్వామి, మండల నాయకులు ఏర్వ వెంకటేశం, పలుసం లింగం, వేముల ముత్తయ్య, లక్ష్మయ్య, ఆనంద్, అమరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం రోడ్లు వేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- బా.జ.పా. డిమాండ్.**

**మోత్కూరు, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 10 లక్షల రూపాయలతో సిసి రోడ్







నిర్మాణాలు చేపట్టారని భా.జ.పా. భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జి తుమ్మల మురళీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు దత్తప్పగూడెం గ్రామంలో ఈ రోడ్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు 4 నెలల క్రితం చేపట్టారని నాణ్యతతో కాకుండా నాసిరకంగా వేశారని, తద్వారా నెలల వ్యవధిలోని రోడ్డు పగుళ్లు వచ్చాయని అన్నారు. నూతన సీసీ రోడ్లు చేపడుతున్న క్రమంలో ఇరువైపులా మట్టి పోయకుండా రోడ్డు పనులు చేపట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, లక్షలు రూపాయలు కేటాయిస్తున్న ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే రోడ్లు దెబ్బ తినడం వల్ల ప్రజాధనం వృధా అవుతుందని, అందుకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమేనన్నారు. నాణ్యత పాటించకుండా నాసిరకం రోడ్లు వేసి కాలయాపన చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో భా.జ.పా జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు గుదే మధుసూదన్, గుంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవాలు ముగింపు

**మోత్కూరు, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** శ్రీ వెంకటేశ్వర స్వామి కాలనీలో తృతీయ వార్షికోత్సవంలో భాగంగా పద్మావతి, గోదాదేవి దేవతలకు గత 5 రోజులుగా నడుస్తున్న తృతీయ వార్షికోత్సవాలు చివరి రోజైన ఆదివారం నాడు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమాలకు ,ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ అధ్యక్షులు ముప్పా వెంకట్ రెడ్డి ఆది వారం నాడు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.




# నేడు ఎమ్మెల్యే సామేల్ రాక



**మోత్కూరు, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సోమవారం నాడు మున్సిపల్ కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం సాయంత్రం మండలంలోని పాటిమాట్ల గ్రామంలోని రైతువేదిక యందు రైతు నేస్తం పురస్కరించుకొని జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ పాల్గొంటారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బీసీలు రాజ్యాధికార దిశగా ఉద్యమించాలి

**మోత్కూరు,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చుక్క సత్యనారాయణ, గుణగంటి చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు




మోత్కూరు మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆ సంఘం జెండాను స్థానిక బీసీ సంఘం నాయకుడు లింగంపల్లి రఘువర్ధన్ రావు.ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాను అత్యధిక ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు జెండాలు మోయించుకుంటూ జిందాబాద్ కొట్టించు కుంటూ రాజకీయంగా బీసీలను ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీసీలు ఐక్యంగా ఉండి తమ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కృషి చేయవలసిన బాధ్యత బీసీలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘం నాయకులు కలిమెల నర్సయ్య, బిరుదు శ్రీను, టంగుటూరి వెంకన్న, బి సుదర్శన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 20న సిపిఐ మండల సభలు



**మోత్కూరు, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 20న సిపిఐ మోత్కూరు మండల మహాసభ స్థానిక కె.ఆర్. భవనం లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి అన్నె పు వెంకట్ ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోధ శ్రీరాములు హాజరు కానున్నట్లు చెప్పారు. 20 ఉదయం 1100 గంటలకు జరిగే ఈ సభకు మండలంలో ఉన్న అన్ని గ్రామ శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిఆర్ఓ ఆదిమూలం సురేష్

**భువనగిరి, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యుల తో కలసి ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు..ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అమ్మవారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగళ్ల చందు, ఆదిమూలం వీరస్వామి, దికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**వలిగొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 85 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చులకే అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి 25 వేల రూపాయల విలువ గల కంటి ఆపరేషన్లను 10 వేల రూపాయలకే చేస్తామని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం అందజేత

**- బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

**దేవరకొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** డిండి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అర్థిక సహాయం అందజేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి జయంత్. గ్రామ శాఖ అద్యక్షులు లోకసాని శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నరసింహా రెడ్డి మహమ్మద్ పాషా జైపాల్ తుమ్మల శ్రీనివాస్ రెడ్డి. తాటికొండ దాసు. బాలాజీ నాయక్ వెంకట్ నారాయణ. సైదులు, శ్రీను, శేఖర్ చిత్రం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన గిరి పుత్రుడు చందర్

**-రత్య తండా వాసుకి డాక్టరేట్**

**-అభినందించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన రమావత్ చందర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీలోడాక్టరేట్ పొందారు. ఆదివారం డాక్టరేట్ సాధించిన చందర్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. ఈ సంద ర్భంగా చందర్‌ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాకు చెందిన చందర్ డాక్టరేట్ పొందడం అభినందనీయమని ఆయన అన్నారు. కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరుపేద కుటుంబంలో జన్మించిన చందర్ డాక్టరేట్ సాధించారని ఆయన అన్నారు.చందర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.రత్య తండలో మొదటి డాక్టరేట్ పొందిన చందర్ అని ఆయన తెలిపారు.



## జైత్యా తండలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దర్శించుకున్న బి ఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ,జూన్ 15(వార్త వేదిక సూర్య):** డిండి మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జైత్య తండలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దర్శించుకునీ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బీ ఆర్ ఎస్



దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ బాలాజీ నాయక్ గోపి రవి చాందు నాగేష్ జోహార్ లాల్ నవీన్ వాల్య గోపాల్ హనుమంతు గోపి వెంకటేష్ నాయక్ విజయ్ నాయక్ బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి రామశర్మ 8వ వర్ధంతి ఘన నివాళులు

**ఎమ్మెల్సీ నెల్లికంట సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి**

**దేవరకొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ దేవరకొండ తాలూకా ఉద్యమ నిర్మాత లలో ఒకరైన అమరజీవి కామ్రేడ్ బొడ్డుపల్లి రామశర్మ గారి 8వ వర్ధంతి సందర్బంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని కామ్రేడ్ పల్లా పార్వత్ రెడ్డి భవన్లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన, ఎమ్మెల్సీ ,సిపిఐ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ నెల్లికంటి సత్యం ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా




నర్సింహా రెడ్డి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,కిన్నెర యాదయ్య,పట్టణ శాఖ కార్యదర్శులు జూలూరి జ్యోతిబస్, ఎండి మైనొద్దీన్,అలామోని మల్లయ్య, కందుకూరి శ్రీను, ఏషామోని మల్లేష్,పర్వతం వేంకటాద్రి,నాయకులు పగిల్లా బుచ్చయ్య,కొండోజు ఆనంద చారి, రాజమల్లయ్య,జక్కా కృష్ణా రెడ్డి,మహేశ్వరం బ్రాహ్మాచారి,కనుగుల యాదయ్య, గోరటి శ్రీను,ఎం లక్ష్మణచారి, వి.బక్కయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యం

**- ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**నల్లగొండ,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** దోపిడీ రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యమని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో రెండు రోజులపాటు జరుగుతున్న సీపీఎం నల్లగొండ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ సమాజం దోపిడీ కొనసాగిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు అందాలని సిపిఎం పోరాడు తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు.



రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అమ్ముతూ సార్వభౌమత్వాన్ని పేదలకు కూలి, భూమి అందే వరకు, దోపిడీ అంతం అయ్యేవరకు ఎర్రజెండా ప్రజల్లో గుండెల్లో ఉంటుందని అన్నారు.ఆదివారం ఉదయం కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మధ్యాహ్నం మతం మతోన్మాదం ప్రతిఘటన ఉద్యమాలు అనే అంశంపై పిట్టల రవి బోధించారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య వ్యవహరించగా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, కొండ అనురాధ, నలగొండ తిప్పర్తి కనగల్లు మాడుగులపల్లి మండల కార్యదర్శిలు నలపరాజు సైదులు, మన్నెం భిక్షం, కానుగు లింగస్వామి పుల్లెంల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డును అందుకున్న చింతపల్లి సదాలక్ష్మి

**నల్లగొండ,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాదులో అలియాడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ అవార్డ్స్ గ్లోబల్ ఐకాన్ ఎక్సెంట్ అవార్డు, ప్రధానోత్సవ కార్యక్రమంలో నల్గొండ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త చింతపల్లి సదాలక్ష్మి బంగారు నంది అవార్డును అందుకున్నారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు వేణుగోపాలచారి, ప్రముఖ హాస్య నటుడు డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ.. డాక్టర్ ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో , వివిధ సామాజిక రంగంలో,వివిధ కళా రంగాలలో సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డుల ద్వారా ప్రోత్సహిస్తున్న, సంస్థను అభినందించారు. సమాజంలో




సామాజిక సేవ చేసే, సామాజిక కార్యకర్తలను,కళాకారులను, వివిధ రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే వారిని గుర్తించడం సంతోషకరమని అన్నారు. అవార్డులు అందు కోవడం వారికి మరింత బాధ్యతను పెంచే విధంగా ఉంటుందని అన్నారు. సదాలక్ష్మి మాట్లాడుతూ.. తను గత కొన్ని సంవత్సరాలుగా పాలు సామాజిక కార్యక్రమాలలో స్వచ్ఛందంగా నిర్వహిస్తూ పాల్గొనడం జరుగుతుందని అన్నారు. తమ సేవలను గుర్తించి అవార్డులు అందజేయడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. మరింత సామాజిక సేవలో ముందుకు పోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత విజయ చిత్ర, గుర్రపు విజయ్ కుమార్, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి డాక్టర్ ఎంఎస్ బాలకృష్ణ, సితేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ దేవసేన, సీనియర్ కవి డాక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ సి నారాయణస్వామి, గుజరాత్ బ్రహ్మ సమాజ అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ మోహత తదితరులు ఉన్నారు.

# మమత హైస్కూల్ 1991- 92 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**నల్లగొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలోని మమత హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా జరిగింది. నాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. నల్గొండ పట్టణం ఆర్టీసీ కాలనీలోని మమత హై స్కూల్ 1991– 92 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నల్గొండ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్ లో ఘనంగా జరిగింది. నాటి విద్యార్థులంతా నేడు ఒకచోట చేరి నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించు కుంటూ పరస్పరం యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మమత హై స్కూల్ కరస్పాండెంట్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నిర్లక్ష్యానికి గురి కావడంతోనే అప్పట్లో తాము మమత హై స్కూల్ ను ప్రారంభించామని తెలిపారు. అనుభవం లేనప్పటికీ పాఠశాలలను నడిపిస్తూ విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ ఇప్పటికీ పాఠశాలను నడిపిస్తున్నామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ నాటి నుండి నేటి వరకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. పండుగలు, సెలవు రోజులు అనే తేడా లేకుండా తరగతులు నిర్వహిస్తే



కష్టమైనప్పటికీ విద్యార్థులు ఎంతో ఇష్టపడి చదివి నేడు ప్రయోజకులై తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు.తమకు అనుభవం లేనప్పటికీ పాఠశాల స్థాపిస్తే సహకరించిన అప్పటి విద్యార్థుల తల్లిదండ్రు లకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 33 ఏళ్ల క్రితం చదువుకున్న తాము అనంతర కాలంలో ఒక్కొక్కరు ఒక్కోచోటికి వెళ్లిపోయారని, వారందరినీ ఒకచోటకి తీసుకురావడానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎన్నో ప్రయత్నాల తర్వాత అందరిని ఒక చోటికి చేర్చామని తెలిపారు. 33 ఏళ్ల తర్వాత తామంతా ఒకచోట చేరి నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాలతో స్నేహ సంబంధాలు మెరుగుపడటంతో పాటు పరస్పరం సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. చదువు చెప్పిన గురువులు కూడా తండ్రులతో సమానమేనని, అందుకే ఫాదర్స్ డే రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల సూచన మేరకు మరోసారి ఏర్పాటు చేసే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రెడ్డిపల్లి గిరి,నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి యాదయ్య, మహమ్మద్ కవి, ఓర్సు వెంకటేశ్వర్లు, వరంగల్ కృష్ణ,సుభాష్ రెడ్డి, రబ్బాని,రాజేందర్ రెడ్డి, అంశాల సత్యనారాయణ, రజని, జ్యోతి, నిర్మల, కవిత, పెద్ది శ్రీనివాస్, మమత హై స్కూల్ ఉపాధ్యాయులు ఎండి సలీం, ప్రతాపరెడ్డి, వెంకటరామిరెడ్డి, దాడి చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యానాల రాధిక, దొడ్డి రామ్మూర్తి, దాడి సుధాకర్ రెడ్డి, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 17 మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి..**

**శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్**

**ప్రజా సంఘాల నేతలు**

**నల్లగొండ, జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల,ఆదివాసీలపై యుద్ధం చేస్తూ బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో 541 మందికి పైగా హత్య చేసిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని,యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందూరి సాగర్,పందుల సైదులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్నికి, చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసులు, మావోయిస్టులపై హత్యాకాండను కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు.విదేశీ, బహుళ జాతి, కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్ప చెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై, మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు.మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు గారిని చంపిన మరసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడంతోనే




బిజెపి ప్రభుత్వం ఎవరి కోసం ఈ మారణకాండ కొనసాగి స్తుందో ఈ దేశ ప్రజలకు అర్థమైందన్నారు. ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటువంటి చట్టబద్ధహక్కులైన 1/70, పిసా చట్టం,అటవీ సంరక్షణ చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను సంపుక తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.శత్రు దేశంతో చర్చలు జరుపుతున్నప్పుడు స్వదేశీ పౌరులతో చర్చలు జరపడానికి అభ్యంతరం ఏమిటన్నారు.కేంద్రం తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి, ఆదివాసీలు, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు., రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకురావడానికి మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి రావాలని,ఈ దేశ సంపదను,ఆదివాసీల ను కాపాడుకునే దిశగా ఈనెల 17 న హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కె.పర్వతాలు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రజాపంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి,టీజేఏసీ జిల్లా నాయకులు తోట నరసింహ చారి,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షం,రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ బీసీ రాజ్యాధి కార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి,చింతల విజయ్ కుమార్ గౌడ్,కొంపెల్లి రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ పోరాటం

**నల్లగొండ,జూన్ 15 (వార్తా వేదిక సూర్య):** పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏడాది కాలంగా పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు వెంటనే ఇచ్చే విధివిధానాలను ప్రకటించి అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు... జర్నలిస్టులు సంక్షేమంలో భాగంగా అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఆసుపత్రులలో ఉచిత చికిత్స, తదితర అంశాలతో పాటు పాత్రికేయుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీల మినహాయింపు ఇవ్వాలని, తాము పోరాడుతున్నట్లు తెలిపారు. తమ వృత్తిలో భాగంగా జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందనీ, వారు దేశహితం కోసమే పని చేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా



(డబ్ల్యూజేఐ) దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని వారు అన్నారు..

**డబ్ల్యూజేఐ నల్లగొండ జిల్లా ఆడ్ హక్ కమిటి ఎన్నిక...**

కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా ఆడ్ హక్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్‌లు ప్రకటించారు. కన్వీనర్ గా గుంటి రామకృష్ణ, కో కన్వీనర్లుగా పాశం అశోక్ రెడ్డి, కట్ట రాంబాబు, భూపతి రాజు, ముచ్చర్ల విజయ్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనగాం సురేష్, అల్లి మల్లికార్జున్, ముచ్చర్ల శ్రీనివాస్, రవీందర్, అంబటి తిరు మలేశ్, తోగోటి రమేష్, బత్తినీ శ్రీనివాస్ గౌడ్, కత్తుల యాద గిరి, టీ యాదయ్య, కత్తుల హరి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**